ఆంధ్రజ్యోతి
తమిళనాడు • మంగళవారం 4 డిసెంబరు 2018

# శ్రీరామచంద్రా వర్సిటీతో తిరుపతి ఐసర్ సంస్థ ఒప్పందం

## డైరెక్టర్ కేఎన్ గణేశ్ ప్రకటన

టీనగర్, డిసెంబరు 3: స్థానిక పోరూరులోని శ్రీరామచంద్రా ఉన్నత విద్యా పరిశోధనా సంస్థ (డీమ్డ్ వర్సిటీ)తో తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐసర్) అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ఆ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ గణేశ్ ప్రకటించారు. సోమవారం మధ్యాహ్నం ఆ విశ్వవిద్యాలయంలో 'డీఎన్ఏ, ఆఎన్ఏ రహితంగా మందుల తయారీ' అనే అంశంపై ఆయన 'ప్రొఫెసర్ ఎస్పీ త్యాగరాజన్ ధర్మనిధి ఉపన్యాసం చూస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం శాస్త్ర సాంకేతిక అంశాలపై ఉమ్మడిగా పరిశోధనలు సాగిస్తామని తెలిపారు. వైద్యరంగంలో మందుల తయారీ కీలకమైన అంశంగా ఉంటోందని, అయితే సామాన్య ప్రజలకు అందుబాటైన ధరలలో మందులు లభించే ందుకు వీలుగా కొత్త పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1928లో ఫ్లెమింగ్ పెన్సిలిన్‌ను కనుగొన్నప్పటి నుంచి వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటు న్నాయన్నారు. నాణ్యమైన మందు లను సరసమైన ధరలకు అందించే దిశగా కొత్త పరిశోధనలు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ చార్లెస్ ఎమ్మానుయేల్ జెబరాజ్, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ మహేశ్ వాకముడి, బయోమెడికల్ సైన్సెస్ టెక్నాలజీ అండ్ రిసెర్చ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సాలమన్ ఎఫ్డీ పాల్, బయోఇన్‌ఫర్మేటిక్స్ విభాగం సీనియర్ లెక్చరర్ హేమలత, మద్రాసు విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ ఎస్పీ త్యాగరాజన్, ప్రొఫెసర్ కేవీ సోమసుందరం, ప్రొఫెసర్ టీజే పార్థసారథి, తిరుపతి ఐసర్ సంస్థకు చెందిన ప్రొఫెసర్లు వీజే రావు, వసుధారాణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామచంద్రా విశ్వవిద్యాలయంలో 'ప్రొఫెసర్ ఎస్పీ త్యాగరాజన్ ధర్మనిధి ఉపన్యాసం చేస్తున్న తిరుపతి ఐసర్ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ గణేశ్